

నిమజ్జనం చేస్తున్న మహంకాళేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య, కాట రమేష్


ఠాకుర్ నరేష్ సింగ్‌ను సన్మానిస్తున్న నక్కా మహేందర్ గౌడ్


పూజల్లో చిన్నారులు స్మిత్, సాయినాథ్


మీరాలంమండి లడ్డూ సొంతం చేసుకున్న విజయ్

వినాయకా.. వీడ్కోలిక

ఘనంగా నిమజ్జనోత్సవం

నందడిగా సాగిన శోభాయాత్ర • పోలీసుల భారీ బందోబస్తు

గణనాథుడికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల పరిధిలో 11 రోజులు పూజలందుకున్న గణపయ్యను మండపాల నిర్వాహకులు గంగమ్మ ఒడికి చేర్చారు. మేళతాళాలు, డప్పు చప్పుళ్లు, యువత కేరింతలతో శోభాయాత్ర సందడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్వాగత తోరణాల వద్ద పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు. శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

– చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం


ఓల్డ్ సిటీ కా రాజా వినాయక విగ్రహంతో నిర్వాహకులు శశాంక్ తివారీ తదితరులు


నిమజ్జనానికి తరలివెళ్లిన జ్యోతిర్లింగాల గణనాథుడు


చార్మినార్ వద్ద మాజీ కార్పొరేటర్ మహ్మద్ గౌస్‌తో రాజ్‌కుమార్ వర్మ తదితరులు


డ్రంకన్ డ్రైవ్ చేయొద్దని తెలియజేస్తున్న కృష్ణ గౌడ్, మహమ్మద్ చాంద్ తదితరులు


లాల్‌దర్వాజ రాజ గణేష్ లడ్డూను 1.74 లక్షలకు కైవసం చేసుకున్న మల్లికార్జున్


ఆగాపురా నుంచి గణేష్ నిమజ్జనానికి తరలివెళ్లిన గుర్రం కృష్ణ స్వామి, గుర్రం రామస్వామి


గోషామహల్‌లో అల్పాహారం పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్ గౌడ్


మార్కండేయనగర్‌లో లడ్డూను దక్కించుకున్న ఓ మహిళ, ధోర్నాల ప్రసాద్


గుడిమల్కాపూర్‌లో..మెట్టు సాయికుమార్‌ను సత్కరించిన తూమ్‌కుంట అరుణ్‌కుమార్


ధూల్‌పేట గణేష్ స్వాగత వేదికపై ఠాకూర్ గోపాల్ సింగ్, బద్రినాథ్ సింగ్‌కు సన్మానం


సబ్జీమండి లడ్డూను రూ.3 లక్షలకు కైవసం చేసుకున్న సుజన్


గుడిమల్కాపూర్‌లో.. దేవర శ్రీనివాస్


గుడిమల్కాపూర్‌లో.. ప్రభు పూజారి తదితరులు


గోల్కొండలో సాయిబాబాచారి తదితరులు


వేడుకల్లో రాజువస్తాద్ తదితరులు


షేక్‌పేట్‌లో.. బాలరాజ్ తదితరులు


కుమ్మరివాడి నుంచి నిమజ్జనానికి తరలివెళ్లిన పార్వతి తనయుడు


పురానాపూల్‌లో..ఇన్‌స్పెక్టర్ సునీల్, లీడర్ శంకర్, రాజేందర్ పర్షద్ జైస్వాల్


తాగునీటి సరఫరా చేస్తున్న వాటర్‌వర్క్స్ డీజీఎం శ్రీనివాస్ తదితరులు


బాంజవాడి బాలమిత్ర మండలి లడ్డూ గెలుచుకున్న గుండా అనికేత్, సురేష్ గుప్తా


జియాగూడ ధార్మిక ఉత్సవ సమితి జాగృతి వేదికపై నుంచి గణేష్ ఊరేగింపు స్వాగతం


స్వాగతం పలుకుతున్న శ్రీనివాసగుప్తా, నరహరిచారి, కిషోర్‌కుమార్ తదితరులు


భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ


వినాయక నిమజ్జనంలో.. కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్


ప్రసాద వితరణ చేస్తున్న మహేశ్వరీ బంధు ప్రతినిధులు


మోజంజాహి మార్కెట్ వద్ద..స్వాగతం పలుకుతున్న వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు


రూ.2లక్షల 61 వేలకు వరుసగా నాలుగోసారి లడ్డూను కైవసం చేసుకున్న చంద్రకాంత్


ఛత్రినాక చౌరస్తాలో..రూ.1.37 లక్షలకు లడ్డూను దక్కించుకున్న సత్యనారాయణ


గౌలిపురాలోని వినాయక నిమజ్జనోత్సవంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు


ట్యాంక్‌బండ్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డితో గోషామహల్ కాంగ్రెస్ నాయకుడు సంతోష్‌గుప్తా


ఎంజేమార్కెట్ వద్ద అన్నప్రసాదం పంపిణీ చేస్తున్న బెజిని శ్రీనివాస్ తదితరులు


బేగంబజార్ వద్ద పప్పు మాత్రేకు సత్కారం


బందోబస్తులో అడిషనల్ డీసీపీ మొహమ్మద్ మాజీద్, ఛత్రినాక ఏసీపీ సీహెచ్. చంద్రశేఖర్

శోభాయాత్ర హైలెట్స్

చార్మినార్: పాతబస్తీలోని చాలా ప్రాంతాల్లోని ఉత్సవాల నిర్వాహకులు లడ్డూలకు వేలాలు నిర్వహించిన అనంతరమే ఊరేగింపులో పాల్గొన్నారు.

- శశాంక్ తివారి టీం ఆధ్వర్యంలో కొనసాగిన ఓల్డ్ సిటీ కా రాజా శోభా యాత్ర భక్తులను ఆకట్టుకుంది.
- చందూలాల్ బేలోలోని గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు పాటేల్ సదానంద్ ఆధ్వర్యంలో ప్రారంభమైన భారీ గణేష్ విగ్రహంతో పాటు ఆపరేషన్ సిందూర్ ఊరేగింపు హైలెట్‌గా నిలిచింది.
- రాజన్నబావి, శివగంగానగర్, పురానాపూల్ తదితర ప్రాంతాల్లోని పిట్టలొల్ల (పార్ధీవాడ) వినాయక శకటాలను వివిధ రకాల పండ్లతో అలంకరించారు.
- నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్, దక్షిణ మండలం డీసీపీ స్నేహా మెహ్రా, తదితరులు ఉదయం నుంచే పాతబస్తీలో పర్యటిస్తూ ఉత్సవాల నిర్వాహకులకు, అధికారులకు పలు సూచనలు చేశారు.
- దక్షిణ మండలం పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నప్పటికీ గతంలో కన్నా ఈసారి ఆలస్యంగా ప్రారంభమైన పాతబస్తీ ప్రధాన ఊరేగింపు.
- మధ్యాహ్నం 1.30 గంటల వరకు కూడా చార్మినార్‌కు చేరుకోని ఊరేగింపు.
- మధ్యాహ్నం 2 గంటల నుంచి ఊపందుకున్న ఊరేగింపు.
- గతంతో పోల్చితే ఈసారి బాలాపూర్ వినాయకుడు చార్మినార్‌కు త్వరగా చేరుకున్నాడు.
- చాంద్రాయణగుట్ట, లాల్‌దర్వాజా, ఉప్పుగూడ, ఛత్రినాక, లాల్‌దర్వాజా మోడ్, శాలిబండ తదితర ప్రధాన రహదారులపై భక్తుల రద్దీ ఎక్కువగా కనిపించింది.
- ఉప్పుగూడ, ఛత్రినాక, గౌలిపురా, లాల్‌దర్వాజ, లాల్‌దర్వాజ మోడ్, శాలిబండ, చార్మినార్, గుల్జార్‌హౌస్‌ల వద్ద స్వాగత వేదికలను ఏర్పాటు చేసి స్వాగతం పలికారు.
- అడుగడుగునా స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారులు భక్తులకు ప్రసాదాలు, తాగునీటి ప్యాకెట్లను అందించారు.
- ఈ స్వాగత వేదికలపై నుంచి పలువురు అధికార, అనధికార ప్రముఖులు ప్రసంగాలు చేస్తూ వినాయక విగ్రహాలకు స్వాగతం పలికారు.

ప్రశాంతంగా గణపతి నిమజ్జనోత్సవం..

సుల్తాన్‌బజార్/గన్‌ఫౌండ్రీ: గణపతి నవరాత్రులను పురస్కరించుకొని శనివారం గణపతి నిమజ్జనోత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయి. నగరం నడిబొడ్డున ఉన్న మోజంజాహీ మార్కెట్ వద్ద, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయక సాగర్ వైపు నిమజ్జనానికి వెళ్తున్న గణనాథులకు స్వాగత వేదిక ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం నుంచి నగరంలోని పలు ప్రాంతాల నుంచి గణనాథులు ట్యాంక్‌బండ వైపు బయల్దేరారు. సాయంత్రం 4 గంటల ప్రాంతాల్లో బాలాపూర్ గణేష్ విగ్రహం మోజంజాహీ మార్కెట్ చౌరస్తా వద్దకు చేరుకోవడంతో వివిధ గణనాథుల రద్దీ మొదలయ్యింది.

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో..

- భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదికకు ముఖ్యఅతిథిగా త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఉడిపి ఉత్తరాది పీఠాధిపతి శ్రీశ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శ డాక్టర్ రావినూతల శశిధర్ పాల్గొని ప్రసంగాలు చేశారు.

భారీ బందోబస్తు..

- గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకొని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ నేతృత్వంలో భారీ పోలీసు బలగాలను మొహరించారు. అడుగడుగున నిఘా ఏర్పాటు చేసి పటిష్ట బందోబస్తును పోలీసులు చేశారు. ట్రాఫిక్ పోలీసులు సైతం ఎలాంటి ట్రాఫిక్‌జామ్‌లు కలుగకుండా అక్కడక్కడ బారికేడ్లు ఏర్పాట్లు చేసి ట్రాఫిక్‌ను నియంత్రించారు.

స్వచ్ఛంద సంస్థల ప్రసాద వితరణ..

- గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకొని భారీ జన సందోహం ఉండే మోజంజాహీ మార్కెట్ చౌరస్తాలో భక్తులకు వివిధ సంఘాల, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ప్రసాద వితరణ చేశారు. ముఖ్యంగా మహేశ్వరీ బంధు ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం అందజేశారు.

కాలుష్య రహిత సమాజానికి కృషి చేయాలి



గన్‌ఫౌండ్రీ: హిందూవులను ఏకం చేసేందుకు సామూహిక గణేష్ నిమజ్జనోత్సవం ఎంతగానో దోహదపడుతుందని త్రిపుర గవర్నర్ ఎస్.ఇంద్రసేనారెడ్డి అన్నారు. శనివారం ఎంజేమార్కెట్ చౌరస్తాలో గణేష్ నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకొని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఏర్పాటు చేసిన స్వాగత వేదిక పై నుంచి ఆయన ప్రసంగించారు. ఏ కష్టం వచ్చినా మొదట గణేషుడికే పూజ చేస్తామని అదేవిధంగా దేశానికి ఏ కష్టం వచ్చినా గణేషునికి పూజలు చేస్తే విఘ్నాలు తొలిగిపోతాయన్నారు. బ్రిటీష్‌వారితో పోరాటం చేసే సమయంలో సైతం హిందూవులను ఐక్యం చేసేందుకు ఎంతగానో ఉపయోగపడ్డాయని గుర్తు చేశారు. ప్లాస్టిక్ రహిత, కాలుష్యరహిత సమాజం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాజీ గవర్నర్ బండ్దారు దత్తాత్రేయ మాట్లాడుతూ..కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు గణేష్ నిమజ్జనోత్సవంలో పాలుపంచుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. ఉత్తర, దక్షిణ భారతదేశ ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. మంచి ఏర్పాట్లు చేసిన ప్రభుత్వానికి, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉడిపి ఉత్తరాది పీఠాధిపతి శ్రీశ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావినూతల శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

హైందవ సమాజం గర్వించేలా ఉత్సవాలు..

దూద్‌బౌలి: హైదరాబాద్‌లో నిర్వహించే గణపతి ఉత్సవాలు హైందవ సమాజం గర్వించదగ్గ విధంగా ఉన్నాయని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన స్వాగత వేదికపై నుంచి ఆయన గణనాథుడి విగ్రహాలకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..46 ఏళ్లుగా హైదరాబాద్‌లో గణేష్ శోభాయాత్రను నిర్వహించుకోవడం సంతోషకరమని అన్నారు.

హైదరాబాద్ గణేష్ ఉత్సవాలకు దేశ విదేశాల్లో పేరుంది: ఈటల రాజేందర్

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన స్వాగత వేదిక పైనుంచి వినాయక విగ్రహాలకు స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ..హైదరాబాద్‌లో నిర్వహించే గణపతి ఉత్సవాలకు దేశ విదేశాల్లో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయన్నారు. భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే శోభాయాత్ర ఎప్పటికై నా యధావిధిగా కొనసాగాలని ఆయన కోరారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రాఘవరెడ్డి, ఉపాధ్యక్షురాలు శశికళ, ఆలే భాస్కర్ రాజ్, ఆలే జితేంద్ర, గణేష్ ఉత్సవ సమితి నాయకులు ఉత్సవాలకు స్వాగతం పలికారు.

విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు


చార్మినార్ వద్ద డీఈ మల్లాది శ్రీధర్ తదితరులు

చార్మినార్: పాతబస్తీలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకున్నామని టీజీఎస్‌పీడీసీఎల్ చార్మినార్ డీఈ మల్లాది శ్రీధర్ అన్నారు. శనివారం పాతబస్తీలో జరిగిన సామూహిక వినాయక నిమజ్జనోత్సవాలను ఎస్ఈ వెంకన్నతో పాటు ఏడీఈ, ఏఈలతో కలిసి స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బాలాపూర్ నుంచి కొనసాగే వినాయక నిమజ్జనోత్సవ ప్రధాన ఊరేగింపు సందర్భంగా అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేసామన్నారు. పాతబస్తీలో జరిగిన గణేష్ నిమజ్జన ఊరేగింపునకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఇప్పటికే తగిన చర్యలు తీసుకోవడంతో ఎక్కడ ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తలేదన్నారు. చార్మినార్ ఏడీఈ మహ్మద్ మక్సూద్, చార్మినార్ ఏఈ మహమూద్ తదితరులున్నారు.

'భారత్ విశ్వగురువుగా మారుతుంది'


అన్నదానం సుబ్రహ్మణ్యంను సత్కరిస్తున్న పలువురు ప్రతినిధులు

గన్‌ఫౌండ్రీ: భారతదేశం రానున్న కాలంలో విశ్వ గురువుగా మారుతుందని కేశవ్ మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి అన్నదానం సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం వైఎంసీఏ హాల్‌లో భారత్ వికాస పరిషత్ తెలంగాణ ప్రాంతం ఆధ్వర్యంలో గురు వందనం–చాత్రాది నందనం పేరిట గురు పూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 32 మంది ఉపాధ్యాయులకు గురువందనం, ఐదుగురు ఉత్తమ విద్యార్థులకు చాత్రాభినందన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గురువులను దైవ సమానంగా పూజించే మన దేశం విశ్వ గురువుగా మారడం ఖాయమన్నారు. సంస్థ అధ్యక్షుడు నాగేశ్వర్‌గుప్తా, కార్యదర్శి శివరామకృష్ణ, సాధన నర్సింహాచార్య చౌదూరు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.